ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :236 శుక్రవారం జూన్ 19 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# ఆన్లైన్ వ్యవస్థ అమలైన అవినీతి తగ్గట్లే

## హుజురాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో




**▫అవినీతి మత్తులో హుజురాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం...**

**▫రిజిస్ట్రేషన్లలో అక్రమ వసూళ్లు..**

**ప్రతి పనికి ఒక రేట్ పిక్స్... ఆ కార్యాలయంలో**

**▫కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియలపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి...?**

(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్)//మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నిఘాలో భాగంగా: ఫైళ్లను బట్టి అదనపు వసూళ్లు జరుగుతున్నాయన్న వాదనలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. స్థానికుల ప్రకారం, సాధారణ రిజిస్ట్రేషన్లతో పాటు వివాదాస్పద భూముల వ్యవహారాల్లో మరింత ఖర్చు అవుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే, ఈ ఆరోపణలపై అధికారుల స్పందన స్పష్టంగా తెలియాల్సి ఉంది! ఏజెంట్ తో వెళ్తేనే ఫైల్లు ముందుకు...?కార్యాలయంలో ఏజెంట్ల ప్రమేయం అధికంగా ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. "ఏజెంట్ లేకుండా పని కష్టంగా మారుతోంది" అనే భావన కొంతమంది పౌరుల్లో ఉందని తెలుస్తోంది. అయితే, ఈ విషయంపై సంబంధిత అధికారుల నుంచి అధికారిక వివరణ రావాల్సి ఉంది. ప్రజా సేవా కేంద్రాల్లో పారదర్శకత మరింత బలోపేతం కావాలని పలువురు కోరుతున్నారు. ఆన్లైన్ వ్యవస్థ అమలైన అవినీతి తగ్గట్లే... హుజురాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోరాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆన్లైన్ రిజిస్ట్రేషన్ వ్యవస్థ ఉన్నప్పటికీ, ప్రాక్టికల్ అమలులో కొన్ని సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ లోపాలను సరిదిద్దితే ప్రజలకు మరింత సౌలభ్యం కలుగుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## అధికారులు మొద్దు నిద్ర విడి సమస్యలను పరిష్కరించాలి..?

ఇప్పటికైనా కరీంనగర్ జిల్లా యంత్రాంగం మొద్దు నిద్ర విడి జిల్లా కలెక్టర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలపై సమీక్ష నిర్వహించాలని కార్యాలయ పరిసరాల్లో పారదర్శక వ్యవస్థను బలోపేతం చేయాలని అవసరమైతే విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవలందించే కేంద్రాలుగా నిలవాలనే ఆశతో, ఆరోపణలపై స్పష్టత రావాలని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ప్రజలు ఎదురుచూస్తున్నారు. వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మీ మా ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో






ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :236 శుక్రవారం జూన్ 19 2026, పేజీలు - 4 వెల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తుగడలు



● ఆధార్, బ్యాంక్ డేటాపై పెరుగుతున్న ముప్పు

● దేశ డిజిటల్ భద్రతకు సవాళ్లు

జూన్ 18(మనప్రజాప్రతినిధి): డిజిటల్ యుగంలో దేశం వేగంగా ముందుకు సాగుతున్న కొద్దీ సైబర్ నేరగాళ్ల దాడులు కూడా పెరుగుతున్నాయి. ప్రభుత్వ సేవల నుంచి బ్యాంకింగ్ లావాదేవీల వరకు అన్నీ ఆన్‌లైన్ ఆధారంగా మారుతున్న నేపథ్యంలో పౌరుల వ్యక్తిగత సమాచారం రక్షణ అత్యంత కీలక అంశంగా మారింది. ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతాల వివరాలు, మొబైల్ నంబర్లు వంటి సున్నితమైన సమాచారాన్ని లక్ష్యంగా చేసుకుని అంతర్జాతీయ సైబర్ ముఠాలు కొత్త పద్ధతులతో దాడులకు ప్రయత్నిస్తున్నట్లు నిపుణులు హెచ్చరిస్తున్నారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది పౌరుల సమాచారాన్ని కలిగి ఉన్న డిజిటల్ డేటాబేస్‌లు సైబర్ నేరగాళ్ల ప్రధాన లక్ష్యాలుగా మారుతున్నాయి. ఒకవేళ ఈ సమాచారంలో కొంత భాగం కూడా నేరగాళ్ల చేతుల్లోకి వెళ్తే ఆర్థిక మోసాలు, గుర్తింపు చౌర్యం, నకిలీ రుణాలు, బ్యాంకు ఖాతాల దుర్వినియోగం వంటి నేరాలకు దారితీసే అవకాశం ఉంటుంది. దీంతో వ్యక్తిగత గోప్యతతో పాటు దేశ ఆర్థిక భద్రత కూడా ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడుతుంది. కృత్రిమ మేధస్సు సాంకేతికత విస్తరిస్తున్న నేపథ్యంలో సైబర్ మోసాలు మరింత ప్రమాదకరంగా మారుతున్నాయి. నకిలీ స్వరాలు, నకిలీ వీడియోలు, డీప్‌ఫేక్

2

## బొగ్గు, గనుల రంగాల అభివృద్ధిపై... కేంద్ర మంత్రి సమీక్ష



○మహారాష్ట్ర సీఎంతో కిషన్ రెడ్డి భేటీ

○పారిశ్రామిక వృద్ధి, ఉపాధి అవకాశాలపై చర్చ

○రాష్ట్ర అభివృద్ధికి కీలక రంగాల బలోపేతంపై దృష్టి

2

## పెట్టుబడుల ప్రాజెక్టులపై... రాష్ట్ర స్థాయి బోర్డు సమీక్ష



◆ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 18వ సమావేశం

◆ఇంధన, ఐటీ, పర్యాటక రంగాల ప్రతిపాదనల పరిశీలన

◆పెట్టుబడుల ఆకర్షణకు కార్యాచరణపై చర్చ

2

## బాధిత బాలికకు శస్త్రచికిత్స... రూ.5 లక్షల ఆర్థిక సాయం



■నిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించిన సీతక్క

■తల్లిదండ్రులకు ధైర్యం చెప్పిన జస్టిస్ పంచాక్షరి

■ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని భరోసా

హైదరాబాద్,జూన్ 18 (మనప్రజాప్రతినిధి): ఖమ్మం జిల్లాలో లైంగిక దాడికి గురై ప్రస్తుతం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికకు వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క, తెలంగాణ లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్య కార్యదర్శి జస్టిస్ పంచాక్షరి నిమ్స్ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా బాలికకు అందుతున్న వైద్య చికిత్స, శస్త్రచికిత్స అనంతర ఆరోగ్య పరిస్థితిపై వైద్య బృందం మంత్రికి వివరాలు అందించింది. బాలిక ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అత్యుత్తమ వైద్య సేవలను అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఆమె కోలుకునేందుకు ప్రత్యేక వైద్య బృందం సేవలందిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం మంత్రి సీతక్క, జస్టిస్ పంచాక్షరి బాలిక తల్లిదండ్రులను కలిసి పరామర్శించారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ కుటుంబ సభ్యులకు మానసిక బలాన్ని అందించారు. రాష్ట్ర ప్రభుత్వం మీకు అన్ని

2

## ఆర్టీసీ ఉద్యోగులకు 11 శాతం ఫిట్‌మెంట్ అమలు

✦ప్రజా పాలన 30 నెలల పురోగతిపై సమీక్ష

✦గుర్తింపు సంఘాల ఎన్నికలకు త్వరలో షెడ్యూల్

✦రవాణా సేవల విస్తరణకు కార్యాచరణ



హైదరాబాద్, జూన్ 18 (మనప్రజాప్రతినిధి): ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడి 30 నెలలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆర్టీసీ అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికులకు మెరుగైన సేవల అందింపుపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సమ్మె సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆర్పీఎస్2021కు సంబంధించిన 11 శాతం ఫిట్‌మెంట్‌ను జూలై 1 నుంచి అమలు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ఈ నిర్ణయంతో ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్థికంగా ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల ప్రక్రియను కూడా త్వరలో ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల షెడ్యూల్‌ను త్వరితగతిన విడుదల చేసి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాగర్‌కర్నూల్, పెద్దపల్లి డిపో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. ఇప్పటికే మంజూరైన బస్ స్టేషన్‌ల నిర్మాణ



2

## గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విద్యాశాఖ అధికారులు



-లోక్ భవన్‌లో తెలంగాణ గవర్నర్‌తో భేటీ

-విద్యా సంక్షేమ సంస్థల కార్యక్రమాలపై చర్చ

-పలు అంశాలపై వివరాలు అందజేసిన అధికారులు

హైదరాబాద్, జూన్ 18 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను రాష్ట్ర ఉన్నత విద్య, సంక్షేమ విద్యా సంస్థల ఉన్నతాధికారులు లోక్ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలోని విద్యా సంస్థల నిర్వహణ, సంక్షేమ కార్యక్రమాలు, విద్యార్థుల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఈ సందర్భంగా చర్చించినట్లు సమాచారం. ఈ భేటీలో కళాశాల విద్య, సాంకేతిక విద్య కమిషనర్ ఎ. దేవసేన పాల్గొన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్యా రంగంలో అమలు చేస్తున్న కార్యక్రమాలు, విద్యార్థులకు

2

# సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తుగడలు

మెదటి పేజీ తరువాయి




సాంకేతికతల ద్వారా ప్రజలను మోసం చేసే ఘటనలు పెరుగుతున్నాయి. వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం నేరగాళ్ల చేతుల్లోకి వెళ్తే ఇలాంటి మోసాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సైబర్ భద్రత నిపుణులు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ సంస్థలు, బ్యాంకులు, డిజిటల్ సేవల సంస్థలు తమ భద్రతా వ్యవస్థలను నిరంతరం బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. అధునాతన రక్షణ సాంకేతికతలు, బహుళస్థాయి భద్రతా ప్రమాణాలు, నిరంతర పర్యవేక్షణ ద్వారా మాత్రమే సైబర్ ముప్పులను సమర్థంగా ఎదుర్కోవచ్చు. అలాగే డేటా రక్షణకు సంబంధించిన చట్టాల అమలు కూడా మరింత కఠినంగా ఉండాల్సిన అవసరం ఉంది. పౌరులు కూడా అప్రమత్తంగా ఉండాలి. గుర్తు తెలియని లింకులు, సందేశాలు, ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలి. ఓటీపీలు, బ్యాంకు వివరాలు, పాస్‌వర్డులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోకూడదు. అనుమానాస్పద లావాదేవీలు కనిపిస్తే వెంటనే బ్యాంకు అధికారులకు, సైబర్ నేర విభాగానికి సమాచారం అందించాలి. డిజిటల్ భారత నిర్మాణంలో సాంకేతికత ఎంత ముఖ్యమో, భద్రత కూడా అంతే ముఖ్యమైనది. ప్రజల సమాచారం రక్షితంగా ఉన్నప్పుడే డిజిటల్ వ్యవస్థలపై విశ్వాసం పెరుగుతుంది. సైబర్ నేరగాళ్ల సవాళ్లను ఎదుర్కొంటూ పటిష్టమైన డిజిటల్ భద్రతా వ్యవస్థలను నిర్మించుకోవడం నేటి అత్యవసర అవసరంగా మారింది.

# బాధిత బాలికకు శస్త్రచికిత్స...రూ.5 లక్షల ఆర్థిక సాయం

మెదటి పేజీ తరువాయి




హైదరాబాద్, జూన్ 18 (మన ప్రజాప్రతినిధి): ఖమ్మం జిల్లాలో లైంగిక దాడికి గురై ప్రస్తుతం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికకు వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క, తెలంగాణ లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్య కార్యదర్శి జస్టిస్ పంచాక్షరి నిమ్స్ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా బాలికకు అందుతున్న వైద్య చికిత్స, శస్త్రచికిత్స అనంతర ఆరోగ్య పరిస్థితిపై వైద్య బృందం మంత్రికి వివరాలు అందించింది. బాలిక ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అత్యుత్తమ వైద్య సేవలను అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఆమె కోలుకునేందుకు ప్రత్యేక వైద్య బృందం సేవలందిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం మంత్రి సీతక్క, జస్టిస్ పంచాక్షరి బాలిక తల్లిదండ్రులను కలిసి పరామర్శించారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ కుటుంబ సభ్యులకు మానసిక బలాన్ని అందించారు. రాష్ట్ర ప్రభుత్వం మీకు అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. బాలిక పూర్తిగా కోలుకునే వరకు అవసరమైన వైద్యం, సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క తెలిపారు. బాధిత కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున బాధిత బాలిక కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయ చెక్కును మంత్రి సీతక్క, జస్టిస్ పంచాక్షరి కలిసి అందజేశారు. చికిత్స, పునరావాసం, కుటుంబ అవసరాల కోసం ఈ సాయం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అవసరమైతే మరింత సహాయం అందించేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. బాలిక ఆరోగ్యం మెరుగుపడి సాధారణ జీవితంలోకి తిరిగి వచ్చే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి సీతక్క పునరుద్ఘాటించారు. కుటుంబానికి అవసరమైన న్యాయపరమైన, ఆర్థికపరమైన సహాయాన్ని అందించడంతో పాటు బాధితురాలికి న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విద్యాశాఖ అధికారులు

మెదటి పేజీ తరువాయి




అందిస్తున్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాల పెంపు చర్యలపై గవర్నర్‌కు వివరించినట్లు తెలిసింది. తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సంఘం కార్యదర్శి వి. విజయేంద్ర బోయి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల పనితీరు, విద్యార్థుల విద్యా ఫలితాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి తదితర అంశాలపై గవర్నర్‌కు వివరాలు అందజేశారు. మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సంఘం కార్యదర్శి బి. సైదులు కూడా గవర్నర్‌ను కలిసిన వారిలో ఉన్నారు. బీసీ గురుకులాల్లో అమలు చేస్తున్న విద్యా, సంక్షేమ కార్యక్రమాలు, విద్యార్థుల సాధికారత కోసం చేపడుతున్న చర్యలను వివరించారు. విద్యా రంగంలో ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలు, విద్యార్థులకు అందిస్తున్న అవకాశాలు, భవిష్యత్ ప్రణాళికలపై అధికారులు గవర్నర్‌తో చర్చించినట్లు తెలుస్తోంది. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై గవర్నర్ ఆసక్తిగా ఆరా తీశారు. ఈ సమావేశంలో ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు. రాష్ట్రంలోని విద్యా సంక్షేమ సంస్థలు మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని గవర్నర్ సూచించినట్లు సమాచారం.



# బొగ్గు, గనుల రంగాల అభివృద్ధిపై...కేంద్ర మంత్రి సమీక్ష


మెదటి పేజీ తరువాయి




ముంబై,జూన్ 18(మన ప్రజా ప్రతినిధి): కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో ముంబైలో సమావేశమయ్యారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ దూబే కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. బొగ్గు, గనుల రంగాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. మహారాష్ట్రలో అమలవుతున్న బొగ్గు, గనుల రంగ ప్రాజెక్టుల పురోగతిని ఈ సందర్భంగా సమీక్షించారు. వివిధ ప్రాజెక్టుల అమలు పరిస్థితి, భవిష్యత్ కార్యాచరణ, రంగ అభివృద్ధికి అవసరమైన చర్యలపై అధికారులు వివరాలు అందించారు. పారిశ్రామిక వృద్ధికి బొగ్గు, గనుల రంగాలు కీలకమని సమావేశంలో అభిప్రాయపడ్డారు. పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థాల సరఫరా, ఉత్పత్తి సామర్థ్యాల పెంపు, పెట్టుబడుల ఆకర్షణ వంటి అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో ఉపాధి అవకాశాల పెంపుకు ఈ రంగాలు మరింత దోహదపడేలా చర్యలు తీసుకోవాలని నాయకులు సూచించారు. కొత్త ప్రాజెక్టుల ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని అభిప్రాయపడ్డారు. మహారాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో గనుల, బొగ్గు రంగాల పాత్రను మరింత విస్తరించే అంశంపై కూడా చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని నిర్ణయించారు. సమావేశం అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ బొగ్గు, గనుల రంగాల అభివృద్ధి దేశ ఆర్థిక పురోగతికి కీలకమని పేర్కొన్నారు. పరిశ్రమల వృద్ధి, ఉపాధి కల్పన, రాష్ట్రాభివృద్ధి లక్ష్యాల సాధనకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామని తెలిపారు.

# పెట్టుబడుల ప్రాజెక్టులపై...రాష్ట్ర స్థాయి బోర్డు సమీక్ష

మెదటి పేజీ తరువాయి



అమరావతి, జూన్ 18 (మన ప్రజాప్రతినిధి): రాష్ట్రంలో పెట్టుబడులను మరింత ఆకర్షించి పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేసే దిశగా రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు 18వ సమావేశం గురువారం సచివాలయంలో జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ రంగాలకు చెందిన పెట్టుబడి ప్రతిపాదనలపై సమగ్రంగా చర్చించారు. సమావేశంలో ఇంధన, సమాచార సాంకేతికత, ఎలక్ట్రానిక్స్, పర్యాటకం, మౌలిక సదుపాయాలు, పరిశ్రమలకు సంబంధించిన పలు కీలక ప్రాజెక్టుల ప్రతిపాదనలను అధికారులు బోర్డు ముందుంచారు. రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే ప్రాజెక్టులను వేగంగా అమలు చేసే అంశంపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పించడంతో పాటు పారిశ్రామిక రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు పెంచే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించినట్లు సమాచారం. అంతర్జాతీయ, జాతీయ స్థాయి సంస్థలను ఆకర్షించేందుకు చేపడుతున్న చర్యల పురోగతిని కూడా సమీక్షించారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతుల ప్రక్రియను మరింత సరళతరం చేసి పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు అందించాలనే అంశంపై అధికారులు నివేదికలు సమర్పించారు. ఈ సమావేశంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, పెట్టుబడుల పెంపు, ఉపాధి కల్పన లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని సమావేశంలో అధికారులు వివరించారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు 11 శాతం ఫిట్‌మెంట్ అమలు

మెదటి పేజీ తరువాయి



పనులకు శంకుస్థాపనలు చేపట్టి సకాలంలో పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. విధుల్లో ఉండగా ఆత్మహత్యకు పాల్పడిన ఉద్యోగి శంకర్ కుటుంబానికి ప్రకటించిన రూ. 1 కోటి ఆర్థిక సాయం, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. దక్షిణ భారత రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు, ప్రధాన కార్యదర్శులు, కమిషనర్లు, ఆర్టీసీ ఎండీలతో త్వరలో సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రజా రవాణా వ్యవస్థను మరింత ఆధునికీకరించడం, సేవల నాణ్యత పెంపు, సంస్థ ఆర్థిక బలోపేతంపై ఆ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు

# మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

-జీడీ నెల్లూరులో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిరసన

-జైన్ ఫ్యాక్టరీ ఎదుట రైతుల ఆందోళన

-ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్



3

# మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

చిత్తూరు, జూన్ 18 (మన ప్రజాప్రతినిధి): మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. జీడీ నెల్లూరులోని జైన్ ఫ్యాక్టరీ ఎదుట జరిగిన ఈ ఆందోళనలో పార్టీ తిరుపతి, చిత్తూరు జిల్లాల అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మామిడి రైతులు నిరసనలో పాల్గొని తమ సమస్యలను వ్యక్తం చేశారు. పంటకు సరైన ధర లేక తీవ్ర నష్టాలు ఎదుర్కొంటు న్నామని, ఉత్పత్తి వ్యయం కూడా తిరిగి రాని పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ మామిడి రైతులు తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. మార్కెట్‌లో ధరలు పడిపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ రైతులకు కనీస మద్దతు ధర కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మామిడి కొనుగోళ్లలో పారదర్శకత ఉండాలని, రైతులకు నష్టం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. రైతుల కష్టాలను ప్రభుత్వం గుర్తించాలని అన్నారు.నిరసనలో పాల్గొన్న రైతులు మామిడి పంటకు గిట్టుబాటు ధర




ప్రకటించాలని, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, మధ్యవర్తుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. పంట సాగు కోసం చేసిన పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. మామిడి రైతులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# వివేక నంద,మంజీర, అక్షర స్కూళ్ల పై చర్యలు తీసుకోవలి

మెదక్ జిల్లా:- రామాయంపేట మండలం తేదీ:- 18/6/2026:ఆట స్థలం లేకుండా నడుస్తున్న ప్రైవేట్ స్కూల్స్ ఫిట్నెస్ లేని బస్సు ల ను సిజ్ చేయాలి వివేక నంద,మంజీర, అక్షర స్కూళ్ల పై చర్యలు తీసుకోవలి యు ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శి భూపాల ఫీజుల లిస్టు స్కూల్ బోర్డులో పెట్టకుండా విద్యార్థుల నుంచి అనేక రకాలుగా ఫీజులు వసూలు చేస్తున్నారని భూపాల్ అన్నార ఈ సందర్భంగా ఆయన జిల్లా అధ్యక్షులు జగన్ ఆధ్వర్యంలో పలు స్కూల్స్ తిరిగి వచ్చిన సమాచారాన్ని ఎంఇఓ ఆఫీసులో వినతి పత్రం అందజేశారు. ఈ విషయమై వారు మాట్లాడుతూ...... మండల కేంద్రంలో శ్రీ శంకర స్కూల్ కి ఎలాంటి వసతులు లేకున్నా పర్మిషన్ ఎలా వచ్చింది అని ఆయన అన్నారు. విద్యార్థుల నుంచి వివేక నంద స్కూల్ మేనేజ్ మెంట్ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. బయట స్టోర్ రూం ద్వార బుక్స్ బ్యాగ్స్



పలు పర్ణించర్స్ పర్మిషన్ లేకుండా అమ్ముతున్నారని ఆయన అన్నారు. పూర్తి గా భద్రతా ప్రమాణాలు లేకుండా స్కూల్ బస్సు లను నడుపుతున్నారని అన్నారు. థ అల్ప బెటీకల్ స్కూల్ కి ఆట స్థలం లేదనీ పిల్లలు మెట్లు ఎక్కడానికి ఇబ్బంది పడుతున్నా రని అన్నారు. కావున ప్రైవేట్ స్కూల్ల పై చర్యలు తీసుకోవాలని ఎంఇఓ ఆఫీసులో వినతి పత్రం అందజేశమని తెలియ జేశారు

# ఎరువులు, విత్తనాల దుకాణాలపై... పోలీస్, వ్యవసాయ-శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు

మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:సత్తుపల్లి పోలీస్ స్టేషన్ ఖమ్మం నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు: అధికారులు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా చూడడంతో పాటు నకిలీ విత్తనాలు, పురుగు మందుల విక్రయాలను అరి కట్టేందుకు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ పర్యవేక్షణలో సత్తుపల్లి పట్టణంలో గురువారం విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి, వ్యవసాయ శాఖ ఇంచార్జి ఏవో సుజాత ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులను, నవతా ట్రాన్స్పోర్ట్ ను సందర్శించి, విక్రయాల రికార్డులు, స్టాక్ వివరాలు, లైసెన్సులు, బిల్లుల నిర్వహణ, నిల్వల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు.రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. అలాగే ప్యాకెట్లపై ఉన్న వివరాలు, తయారీ తేదీలు, గడువు తేదీలు, కంపెనీ గుర్తింపు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులను మోసం చేసే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు లేదా నాసిరకం పురుగుమందులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణాల యజమానులపై కఠిన చర్యలు




తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే కేసులు నమోదు చేసి, పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు చేపట్టేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు.రైతులు వ్యవసాయ సీజన్ ప్రారంభంలో విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. బిల్లు లేకుండా కొనుగోలు చేసిన వస్తువుల విషయంలో భవిష్యత్తులో సమస్యలు తలెత్తితే చర్యలు తీసుకోవడం కష్టమవుతుందని తెలిపారు. అలాగే అనుమానాస్పదంగా కనిపించే విత్తనాలు లేదా ఎరువుల గురించి వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

# లాడ్జీలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఖమ్మం అర్బన్ పోలీసులు

మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్నేరాల నియంత్రణ, భద్రతా చర్యల్లో భాగంగా ఖానాపురం హవెలి ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ ఆధ్వర్యంలో లాడ్జీలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గుర్తింపు పత్రాలు రిజిస్టర్ ఎంట్రీలు, సీసీటీవీ కెమెరాల పనితీరు మరియు చెక్-ఇన్, చెక్-అవుట్ సమయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. లాడ్జీ యాజమాన్యం గెస్ట్ల నుండి ఒరిజినల్ గుర్తింపు కార్డులను పరిశీలించి, వాటి జిరాక్స్లను భద్రపరచాలన్నారు. సరైన గుర్తింపు లేకుండా ఎవరికీ గదులు కేటాయించకూడదన్నారు. హోటల్ ప్రవేశ ద్వారాలు, ఎగ్జిట్ గేట్లు, మరియు రిసెప్షన్ ప్రాంతాలలో (హెచ్‌డీ ) సీసీటీవీ కెమెరాలు 24/7 పనిచేసేలా చూడటం యాజమాన్యం బాధ్యతని అన్నారు. లాడ్జీలో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు లేదా అసాధారణ కార్యకలాపాలు



జరుగుతున్నట్లు గమనిస్తే, యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సరైన రికార్డులు నిర్వహించని మరియు భద్రతా ప్రమాణాలను పాటించని లాడ్జీల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.బల్లెపల్లి గణేష్ టౌన్ షిప్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు.

# తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేసిన పోలీసులు

మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ఖమ్మం టౌన్ ఏసిపి కార్యాలయంతలసేమియాతో పోరా డుతున్న పిల్లలకు మేమున్నా మంటూ..సహాయం చేయడానికి ఖమ్మం టౌన్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏసీపీ రమణమూర్తి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి 100 మందిపైగా దాతల నుంచి రక్తం సేకరించి తలసేమియా బాధితులకు అప్పగించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..యువత రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఖమ్మం టౌన్ ఏసీపీ



రమణమూర్తి అన్నారు. ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి సందర్భాల్లో రక్తదానం చేయడం అలవాటుగా చేసుకోవాలన్నారు. దాతలు తక్కువ కావడం వల్లే అవసరాలకు సరిపడా రక్తం లేక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.రక్తాన్ని దానం చేయడం ద్వారా కొత్త జీవితాన్ని ప్రసాదిస్తున్న ఆటో వర్కర్స్ యూనియన్, అంబులెన్స్ , ప్రజలు రక్తదానం చేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు కరుణాకర్, బాలకృష్ణ, మోహన్ బాబు, ఉస్మాన్ షరీఫ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వైద్యంలో యశోద ఆసుపత్రిలో నూతన విప్లవం

(మనప్రజాప్రతినిధి ): దేశంలోనే మొదటిసారి గాయశోద ఆసుపత్రిలో "హైపర్ సైట్" చికిత్స అందుబాటులోకి ప్రపంచ స్థాయి సాంకేతికతతో క్యాన్సర్ చికిత్స క్యాన్సర్ నిపుణులు డాక్టర్ టీ. స్రవంతిభువనగిరి టౌన్ దేశంలోనే వైద్య సేవల్లో సరికొత్త రికార్డులను సృష్టిస్తున్న సికింద్రాబాద్ లోని ప్రముఖ యశోద ఆసుపత్రి క్యాన్సర్ రోగుల పాలిట వరంగా మారింది. ప్రపంచ స్థాయి నాణ్యమైన చికిత్సను సామాన్యులకు సైతం అందుబాటులోకి తెస్తూ, క్యాన్సర్ వైద్యంలో సరికొత్త విప్లవానికి తెరలేపింది. భారతదేశంలోనే మొట్ట



మొదటిసారిగా అత్యంత అధునాతనమైన "హైపర్ సైట్" రేడియేషన్ టెక్నాలజీని యశోద ఆసుపత్రి ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక సంకల్ప హోటల్ లో గురువారం క్యాన్సర్ నిపుణులు యశోద ఆసుపత్రి డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధి తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ ప్రపంచస్థాయిలో క్యాన్సర్ పై వస్తున్న మార్పులు చికిత్స అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ దేశంలోనే క్యాన్సర్ వ్యాధిపై నివారణకు "హైపర్ సైట్" సాంకేతికతతో యశోద ఆసుపత్రిలో అందుబాటులోకి రావడం ఒక విప్లవం అన్నారు. ఈ నూతన సాంకేతికత ద్వారా వివిధ రకాల క్యాన్సర్లకు అత్యంత ఖచ్చితత్వంతో కూడిన చికిత్స అందించడం సాధ్యమవుతుందని ప్రముఖ క్యాన్సర్ నిపుణులు డాక్టర్ స్రవంతి తెలిపారు.సాధారణంగా క్యాన్సర్ అనగానే ప్రజల్లో తీవ్రమైన భయాందోళనలు నెలకొంటాయని, అయితే సరైన సమయంలో వ్యాధిని గుర్తిస్తే సంపూర్ణంగా నయం చేయవచ్చని డాక్టర్ స్రవంతి పేర్కొన్నారు. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన "హైపర్ సైట్" టెక్నాలజీ ద్వారా క్యాన్సర్ కణితుల (టూమర్స్) పరిమాణాన్ని, అవి ఉన్న స్థానాన్ని సెకన్ల వ్యవధిలో, అత్యంత స్పష్టమైన ఇమేజింగ్ ద్వారా స్క్రీన్‌పై చూడవచ్చని వివరించారు. దీనివల్ల కణితి చుట్టూ ఉండే ఆరోగ్యకరమైన అవయవాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా, కేవలం క్యాన్సర్ కణాలపై మాత్రమే రేడియేషన్ ప్రభావం పడేలా ఖచ్చితమైన చికిత్స అందించవచ్చు. బ్రెస్ట్ క్యాన్సర్, లంగ్ క్యాన్సర్, ప్రొస్టేట్, గ్యాస్ట్రోఇంటెస్టినల్ మరియు తల-మెడ భాగాలలో వచ్చే వివిధ రకాల క్యాన్సర్లకు ఈ విధానం అద్భుతంగా పనిచేస్తుందని ఆమె అన్నారు.ఈ సరికొత్త చికిత్సా విధానం వల్ల రోగులు ఆసుపత్రిలో గడపాల్సిన సమయం చాలా వరకు తగ్గుతుందని, రేడియేషన్ దుష్ప్రభావాలు సైడ్ ఎఫెక్ట్స్ కూడా తక్కువగా ఉంటాయని డాక్టర్ స్రవంతి స్పష్టం చేశారు. క్యాన్సర్ పట్ల సమాజంలో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని, లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలు, అత్యాధునిక మౌలిక వసతులు కలిగిన యశోద ఆసుపత్రిలో ఈ "హైపర్ సైట్" టెక్నాలజీ అందుబాటులోకి రావడం దేశీయ వైద్య రంగంలో ఒక మైలురాయిగా నిలిచిందని తెలిపారు. ఎలాంటి సంక్లిష్టమైన క్యాన్సర్ రకాలకైనా ఇక్కడ అంతర్జాతీయ స్థాయి చికిత్స లభిస్తుందని, రోగులు ధైర్యంగా ఉండి వ్యాధిపై పోరాడి క్యాన్సర్ పై విజయం సాధించాలని డాక్టర్ స్రవంతి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ యం. వెంకట్ , జనరల్ మేనేజర్ కే,సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహారించ వ్యాపారులపై కఠిన చర్యలు

మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:వైరా పోలీస్ స్టేషన్ ఖమ్మం వ్యవసాయ శాఖ ఏవో మంజూమ్ ఖాన్, వైరా ఎస్సై రామారావు తెలిపారు.వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టడానికి వ్యవసాయ, పోలీస్ శాఖలు సంయుక్తంగా వైరా లోని తాడిపూడిలో ముమ్మర తనిఖీలు చెప్పట్టారు. విత్తన దుకాణాలు, గోదాములు, రవాణా కేంద్రాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులను సందర్శించి, విక్రయాల రికార్డులు, స్టాక్ వివరాలు, లైసెన్సులు, బిల్లుల నిర్వహణ, నిల్వల పరిస్థితులను క్షుణ్ణంగా



పరిశీలించారు.రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. అలాగే ప్యాకెట్లపై ఉన్న వివరాలు, తయారీ తేదీలు, గడువు తేదీలు, కంపెనీ గుర్తింపు తదితర అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ...రైతుల ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ రంగం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిదని, రైతుల కష్టార్జిత సంపాదనను దోచుకునే నకిలీ వ్యాపారులపై పోలీస్, వ్యవసాయ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.వైరా పరిసర ప్రాంతాల రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని అధికారులు ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని వెల్లడించారు.కార్యక్రమంలో ఏడిఏ పరిణశ్రీ పాల్గొన్నారు.

# యాభై వేల మెగా డీఎస్సీ ఉద్యోగాలు ఏమయ్యాయి...?

-ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయి?
-అసెంబ్లీలోనూ ఉద్యోగ నోటిఫికేషన్లపై గళమెత్తినం.
-ఉద్యోగాలపై యువత ఆశలతో ప్రభుత్వం ఆటలాడుతోంది
-నోటిఫికేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం యువతను మోసం చేస్తోంది
-కేసీఆర్ హయాంలో 1.62 లక్షల ఉద్యోగాలు భర్తీ..
-ఈ ప్రభుత్వం పన్నెండు వేల ఉద్యోగాలే ఇచ్చింది..
-యువత ఆశలపై కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు చల్లుతుంది
-ఉద్యోగార్థులకు డిజిటల్ వేదికగా రాకేష్ రెడ్డి e`Classroom యాప్
-చదువు,జ్ఞానమే యువతకు అసలైన శక్తి...
-నాడు టీచర్ ఒక్కరే సోర్స్.. నేడు సమాచారం చేతిలోకి వచ్చింది
-సాంకేతికతను ఉపయోగించుకుని లక్ష్యాలను చేరుకోవాలి
-ప్రభుత్వ ఖాళీల భర్తీ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉంది
-రాకేష్ రెడ్డి సేవలు నిరుద్యోగులకు ఆదర్శం
-వ-జశ్రీఝంంతీశీవి యాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి





మనప్రజాప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.తెలంగాణలో యాభై వేల మెగా డీఎస్సీ ఉద్యోగాలంటూ గతంలో నిరుద్యో గులకు హామీలు ఇచ్చారని,ఆ పోస్టులు ఏమయ్యాయి.తాము అధి కారంలోకి వస్తే ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్,రెండున్నరేళ్లు గడుస్తున్నా కనీసం ఇరవై వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేకపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం పై జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ఒకే సారి పదహారు వేలు,పదిహేడు వేల చొప్పున భారీగా నోటిఫికేషన్లు పోలీస్ శాఖలో ఇచ్చామని, కేవలం పోలీస్ శాఖ లోనే దాదాపునలభై ఎనమిది వేల పోస్టులు భర్తీ చేసామని ఆయన గుర్తుచేశారు.గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లా విద్యార్థులు,నిరుద్యోగ యువత కోసం ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన రాకేష్ రెడ్డి వ-జశ్రీఝంంతీ శీశీవి మొబైల్ యాప్‌ను అంబేద్కర్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ రాకేష్ రెడ్డి తనకున్న ఉన్నత చదువు,జ్ఞానంతో ఉద్యోగ అభ్య ర్థులకు సహాయం చేయాలనే ఆలోచనతో ఈ డిజిటల్ యుగంలో ఇంట్లోనే ఉండి చేతిలో చదువుకోవడానికి వీలుగా సమాచారాన్ని ఈ యాప్‌లో పొందుపరిచారు.ఇందుకు సహకరించిన చక్రవర్తి కి,రాకేష్ రెడ్డికి అభినందనలు. విద్యార్థులంతా ఈ యాప్‌ను ఉప యోగించుకుని వారి పేరు గుర్తుపెట్టుకోవాలి.తాను నలభై ఏళ్ల క్రితం సోడాశపల్లి అనే చిన్న గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివాను.ఆ తర్వాత ఉస్మా నియా యూనివర్సిటీలో చదువుకున్నానని గుర్తుచేసుకున్నారు.ఆ రోజుల్లో విద్యార్థులకు ఉన్న ఏకైక సోర్స్ టీచర్ మాత్రమే.టీచర్ ఏం చెప్తే అదే విద్య,దానిపై ఎలాంటి డిస్కషన్ ఉండేది కాదు.లైబ్రరీ లలో పుస్తకాలు,సమాచారం, మెటీరియల్ చాలా తక్కువగా ఉండేవి. అప్పట్లో అద్భుతమైన టీచర్లు ఉండేవారు.ఈనాడు ఉన్న కార్పొరేట్ శక్తులు ఒకే పేరుతో ఇంటర్మీడియట్ లోనే టీచర్లను విడగొట్టారు. టీచర్ యొక్క గుర్తింపును ఈ కార్పొరేట్ శక్తులు తీసేశాయి.టీచర్ ఏం చెప్తున్నారనే దానికంటే టీచర్ల దగ్గర నుంచి పిల్లలు ఏం నేర్చుకున్నారనేది ముఖ్యం.నాడు టీచర్ చెప్తే వేదంగా భావించేవారు,కానీ నేడు టీచర్లు క్లాస్‌కు వెళ్లాలంటేనే భయపడుతున్నారు.నాడు టీచర్ మాత్రమే సోర్స్ కాగా...నేడు రాకేష్ రెడ్డి గారు ఇన్ఫ ర్మేషన్ మొత్తాన్ని ఒక పూసలాగా గుచ్చి విద్యార్థుల చేతుల్లోకి తీసుకు వచ్చారు.మనకు చదువు, జ్ఞానం ఉంటేనే సమాజంలో విలువ ఉంటుంది.సబ్జెక్టు, నాలెడ్జ్ ఉంటే మీకు ఏ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీల అవసరం లేదు.సబ్జెక్టు, లాంగ్వేజ్ రెండూ ప్రెసెంట్ చేయగలిగితే ఏ ఉద్యోగమైనా కొట్టొచ్చు. చదువుకునే సమయంలోనే కష్టపడి చదువుకోవాలి.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలలో ఐటీ ఉద్యోగాలు,అనేక ప్రైవేట్ పరిశ్ర మలలో ఉద్యోగాలు వస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగాల కోసం కచ్చితం గా కొట్లాడుదాం.రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల్లో ఖాళీలను నింపడం మన హక్కు,వాటి కోసం పోరాడుదాం.గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఉద్యోగాలు ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు మాట్లాడింది.తాను రెండు సార్లు ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు వరంగల్‌లోని అనేక యూనివర్సిటీలు,కాలేజీలకు వెళ్లి మాట్లాడాను.ఏ రాష్ట్రంలోనైనా,దేశంలోనైనా వారి ఆర్థిక పరిస్థితి,అవసరాన్ని బట్టి ప్రభుత్వ ఉద్యోగాలు జనాభాలో కేవలం ఒక శాతం నుండి శాతం లోపే ఉంటాయి.ఇవి ప్రజలకు సేవలు అందేందుకే ఉంటాయి.గత ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేదనడం పచ్చి అబద్ధం.తాను తొమ్మిది ఏళ్లు ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు అనేకమంది నిరుద్యోగ సంఘాల మిత్రులు తన దగ్గరికి వస్తే,వారిని మంత్రుల దగ్గరకు,సీఎం దగ్గరకు తీసుకువెళ్లి నోటిఫికేషన్లు ఇప్పించిన సందర్భాలు అనేకం ఉన్నాయి.గత ప్రభుత్వం మూడు సార్లు నోటిఫికేషన్లు ఇచ్చి నలభై ఏడు వేల అని పేర్కొన్నారు.పోలీస్ ఉద్యోగాలను భర్తీ చేసింది.వయసు పెంపు,రన్నింగ్ పోటీ పరీక్షల ఇబ్బందులను తొలగించి నిరుద్యోగులకు మేలు చేయడంలో ముందున్నాం.ప్రస్తుతం పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఇరవై వేల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే,ఈ ప్రభుత్వం కేవలం నాలుగు లేదా ఐదు వేలు మాత్రమే ఎందుకు ఇస్తోం దని ప్రశ్నిస్తున్నాను..యువత రెండేళ్లగా రాత్రింబగళ్లు కష్టపడి ఉద్యోగం వస్తుందనే ధీమాతో ప్రిపేర్ అవుతుంటే,వారిపై నీళ్లు చల్లినట్లు ఈ తక్కువ పోస్టులు ఇవ్వడం ఏంటి?2014 తర్వాత ప్రతి పోలీస్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ ఇచ్చింది, పరీక్షలు నిర్వహించింది, రిజల్ట్స్ ఇచ్చింది అంతా కేసీఆర్ ప్రభుత్వమే.చిన్న చిన్న లోపాల వల్ల ఆగిపోయిన ఆ రిక్రూట్‌మెంట్‌కు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం నియామక పత్రాలు (పట్టాలు) ఇచ్చింది తప్ప,కొత్తగా ఒక్క పోలీస్ ఉద్యోగం కూడా ఇవ్వలేదు.తండాలు,గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి వస్తే 'మెగా డీఎస్సీ' ఇస్తామని,ఒకేసారి యాభై వేల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. ఉద్యోగాలు ఇవ్వట్లేదని ఒక అమ్మాయి ఓటు వేయనని కూడా చెప్పిం ది.కానీ అధికారంలోకి వచ్చాక డీఎస్సీ పేరు చెప్పి మోసం చేశారు. గతంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎనమిది వేల టీచర్ల ఉద్యోగాలను ఫిల్ అప్ చేశాం.తెలంగాణలో వెయ్యికి పైగా గురుకులాలు ఓపెన్ చేసి,వాటికి ఇరవై ఐదు వేల ఉద్యోగాలు అవసరమైతే 2014 నుండి 2023 వరకు గత ప్రభుత్వం పన్నెండు వేల గురుకుల ఉద్యోగాలను (ఎస్సీ, ఎస్టీ) నింపింది.ఇంకో ఆరు వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తామన్నాం.మార్చి తర్వాత మరో నాలుగు వేల ఉద్యోగాలు వస్తాయని చెప్తే నమ్మలేదు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక గతంలోని ఆరు వేల ఉద్యోగాల నోటి ఫికేషన్‌ను క్యాన్సిల్ చేసి,దానికి కేవలం ఐదు వేలు యాడ్ చేసి మొత్తం పదకొండు వేలు మాత్రమే ఇచ్చారు.యాభై వేల డీఎస్సీ ఇస్తామని చెప్పి నిరుద్యోగు లను మోసం చేశారు.మొన్న అసెంబ్లీలో మేము జాబ్ క్యాలెండర్ గురించి అడిగాం.మ్యానిఫెస్టోలో చెప్పినట్లు ఏ ఏ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి,ఏ నెలలో నోటిఫికేషన్ ఇస్తారు,ఏ నెలలో రిజల్ట్స్ ఇస్తారు, ఏ నెలలో ఆర్డ ర్స్ ఇస్తారో మెన్షన్ చేయాలన్నాం.మేము అమరుల స్తూపం వద్దకు వెళు తుంటే పేపర్లు గుంజుకున్నారు,అసెంబ్లీ ముందు బైఠాయించి వెంటపడితే.. చివరకు ఖాళీలు,డేట్లు ఏవీ లేకుండా కేవలం ఒక నల్ల కాగితం మీద రాసి తూతూమంత్రంగా జాబ్ క్యాలెండర్ ఇచ్చారు.మొన్న సీఎం అసెంబ్లీ వేదికగా యాభై వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్తే మేము ప్రశ్నించాం.2023 తర్వాత ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని అడి గితే కేవలం పన్నెండు వేల ఉద్యోగాలకే ఇచ్చామని ఒప్పుకున్నారు.నిరుద్యోగులను నిత్యం మోసం చేస్తున్నారు. దిల్ సుఖ్ నగర్,అశోక్ నగర్,వరంగల్ హెడ్‌క్వార్టర్స్‌లో ఎంతో మంది నిరుద్యోగులు కోచింగ్ సెంటర్లలో ఉద్యోగాల కోసం ఎదురుచూ స్తున్నారు.నిరుద్యోగుల కోసం అసెంబ్లీ లోపల మేము,అసెంబ్లీ బయట మా విద్యార్థి విభాగంతో పాటు రాకేష్ రెడ్డి,ఆనాటి నుంచి ఈనాటి వరకు నిర్భయంగా కొట్లాడుతున్నారు. రాజకీయంలో ఎంతోమంది వస్తుంటారు పోతుంటారు. నిరుద్యోగులకు పైసలు కావా లన్నా..వారి తరఫున నిలబడాలన్నా రాకేష్ రెడ్డి ముందుంటున్నారు.2014 నుండి 2023 వరకు కేసీఆర్ గారు ఇచ్చిన ఉద్యోగాలు 1.62 లక్షలు.కానీ ఈ ప్రభుత్వం ఇచ్చింది కేవలం పన్నెండు వేల ఉద్యోగాలు మాత్ర మే, అవి కూడా గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లే తప్ప కొత్తవి కావు.గత ప్రభుత్వంలో ఉన్న ఒకే ఒక్క మిస్టేక్ గ్రూప్-1 పేపర్ లీక్ కావడం. ఆ లీకేజీతో బాధ్యత ఉన్నా లేకున్నా పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను తొలగిం చాలని అందరం కోరినాం.ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడి చెప్పారు.కానీ మొన్న బీజేపీ ఎంపీలు,మంత్రులు మాట్లాడుతూ.. ఉద్యోగాలతో పాటు ఉపాధి కూడా కల్పిస్తున్నామని,ఆ ఉద్యోగాల కింద ఉపాధిని కూడా లెక్కే సుకోమని చెప్పడం చాలా దురదృష్టకరం. యువత ప్రభుత్వ ఉద్యోగాలు కోరుకోవడంలో తప్పు లేదు.ఐటీ రంగంలో తెలంగాణ,తెలుగు ప్రజలు యూఎస్ఏ లోనూ,ఇక్కడా సంపాదిస్తున్నారు.గత ప్రభుత్వం 2014లో మూడు లక్షల ఐటీ ఉద్యోగాలతో ప్రయాణం మొదలుపెట్టి 2023 నాటికి వాటిని పది లక్షలకు పెంచింది.కానీ ఈ మూడేళ్లలో ఒక్క ఐటీ ఉద్యోగం కూడా రావడం లేదు..ఉన్న చిన్న చిన్న ఉద్యోగాలు కూడా ఊడిపోతున్నాయి. యూనివర్సిటీల్లో కొత్తగా ఎలాంటి కోర్సులు ప్రవేశపెట్టలేదు.కాకతీయ యూనివర్సిటీ లో పలువురు ఉద్యోగాలు పర్మనెంట్ చేయాలని అడుగు తున్నారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం టెంపరరీ పేరు మీదున్న ఒక వెయి ఇరవై మంది ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని జీవో తీసుకొస్తే..ఆర్జేఏసీ (ఆరోగ్యంల్ సంస్థ/నిరుద్యోగ సంస్థ) కోర్టుకు వెళ్లి అడ్డుపడింది.ఆనాటి నుండి ఈనాటి వరకు దాన్ని అడ్డుకున్నారు. ఈ రిక్రూట్‌మెంట్‌లో ఒక్క జూనియర్ డిగ్రీ పోస్టు కూడా ఫిలప్ చేయలేదు,గతంలో చేసింది కేసీఆర్ ప్రభుత్వమే.ఆనాడు మాట్లాడిన కోదండరామ్ ఎటు పోయాడు? తీన్మార్ మల్లన్న ఎటు పోయాడు? అకునూరి మురళి ఎటు పోయారు? వరంగల్ గురిం చి మాట్లాడిన వారంతా ఇప్పుడు ఎక్కడ దాక్కున్నారు? అని ప్రశ్నించారు.వరంగల్ యువత ఉద్యమాల్లో ఏనాడూ వెనకడుగు వేయలేదు.నాడు సమ్మక్క-సారలమ్మ పౌరుషం,రాణి రుద్రమదేవి పౌరుషం, చాకలి ఐలమ్మ త్యాగం, దొడ్డి కొమురయ్య మొదటి అమరత్వం స్ఫూర్తితో మన ఉద్యోగాలు, నోటిఫికేషన్ల కోసం కచ్చితంగా కొట్లాడాల్సి న అవసరం ఉంది.వరంగల్‌కు ఇష్టమైన బతుకమ్మను తెలంగాణ తల్లి చేతిలో నుంచి మాయం చేశారు.మన కాకతీయ చిహ్నాన్ని కూడా ప్రభుత్వ చిహ్నాల నుండి తప్పించారు.ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం చదువుతో పాటు అడుగులో అడుగు వేసి పోరాడుదాం.రాకేష్ రెడ్డి చేస్తున్న ఇటువంటి సామాజిక సేవలు నిరంతరం కొనసాగాలని కోరుకుంటున్నాను.



# ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడిగా అందె అశోక్

-సిద్దిపేట జిల్లా ఏఐటీయూసీ నాలుగవ మహాసభలో ఏకగ్రీవ ఎన్నిక
-కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తా
-ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు అందె అశోక్






మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.అఖిల భారత కార్మిక సంఘాల కార్మిక సంఘాల సమాఖ్య (ఏఐటీయూసీ) సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా అందె అశోక్ ఎన్నికయ్యారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగిన ఏఐటీయూసీ నాలుగవ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గురువారం చేర్యాల మండల కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షుడు గా బాధ్యతలు అప్పగించిన పార్టీ,కార్మిక సంఘం నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ,సంక్షేమం, కనీస వేతనాల అమలు,సామాజిక భద్రత వంటి అంశాలపై కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.అశోక్ నియామకం పట్ల పలువురు కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.తమ ఎన్నికకు కృషిచేసిన ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్,జిల్లా అధ్యక్షులు ఆది రంగారెడ్డి,జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ,విస్తృతస్థాయి సమావేశం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూన్ 18:చేగుంట మండలం లోని ఆర్ &బి గెస్ట్ హౌస్ లో కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ అధ్యక్షతన గురువారం నాడు కాంగ్రెస్ పార్టి గ్రామ బూత్ లెవల్ ఏజెంట్ ల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమం లో జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్, వివిధ గ్రామాల బూత్ ఏజెంట్ లు, సంతూష్, అశోక్ నాగరాజు, ప్రశాంత్, రాంచందర్ రెడ్డి, పోచయ్య, సిద్దిరాములు, శంకరయ్య, సాబీర్, కమ్మరి సంతోష్, శ్రీనివాస్, పాల్గొన్నారు, వారికి ఓటర్ జాబితా ప్రతేక సమగ్ర సవరణ బుక్ లేట్ ఇవ్వడం జరిగింది

# సీఎం క్యాంప్ ఆఫీస్ ముట్టడికి వెళ్తున్న బి.ఆర్.ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్




మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూన్ 18:అక్రమ అరెస్టులతో ఎక్కువ రోజులు ప్రభుత్వాన్ని కొనసాగించ`లేవని,సీఎం క్యాంప్ ఆఫిస్ ముట్టడికి వెళ్తున్న చేగుంట మండల బి.ఆర్.ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్ చేసిన సందర్భంగా వారు, మాట్లాడుతు,ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్నటువంటి రేవంత్ రెడ్డి సర్కార్, దోచుకుని దాచుకోవడం తప్ప ప్రజలకు ఇచ్చినటువంటి హామీలు, ప్రజలకు కావలసి నటువంటి సంక్షేమం, రాష్ట్రాన్ని కావలసినటువంటి అభివృద్ధి గురించి పట్టించుకోకుండా ప్రజలను పక్కదోవ పట్టిస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుని , ప్రశ్నిస్తున్న తెలంగాణ ప్రజలు అమాయకులు కారని,ఉద్యమం నుంచి పాలన దాకా అన్నింటినీ చూసిన రాజకీయంగా చైతన్యవంతమైన తెలంగాణ ప్రజలు విఫలమైన రేవంత్ సర్కారు పాలనలో పూర్తిగా ఎన్ని అటెన్షన్, డైవర్షన్ డ్రామాలకు పాల్పడినా ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టుడు ఖాయమన్నారు.అరెస్ట్ అయిన వారిలో సోమా సత్యనారాయణ, డిష్ రాజు, యూత్ అధ్యక్షులు అన్నం రవి, కుర్ర లక్ష్మీనారాయణ, ఆగల్ దీవి, శ్రీను, కోయల్ కార్ రాజేష్, మంచి కట్ల వంశీ,తదితరులు ఉన్నారు.

# సోలిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ

## మంచినీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ప్రారంభించిన బీర్ల అయిలయ్య, బండ్రు శోభారాణి



మనప్రజాప్రతినిధి తెలుగుదినపత్రిక:యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం సోలిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య , మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి ముఖ్య అతిథిగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన మంచినీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని అన్నారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించడం ఎంతో సంతోషకరమైన విషయమని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.అదేవిధంగా గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో మంచినీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ప్రారంభించడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో స్వచ్ఛమైన తాగునీరు కీలక పాత్ర పోషిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ప్రతి గ్రామంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, గ్రామాల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు బీర్ల అయిలయ్య గారికి ఘన స్వాగతం పలికి తమ సమస్యలను వివరించగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలి తపస్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 18:ప్రస్తుతము సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట (ఉపాధ్యాయ అర్హత పరీక్ష )రద్దు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి వారి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి, కేంద్ర విద్యాశాఖ మంత్రి గారికి,దేశ ప్రధాని గారికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఎన్నో పరీక్షల వడపోత తర్వాత టీచర్లు గా ఎంపికై న వారికి ఈ టెట్ పరీక్ష ఏమిటని వారు ప్రశ్నించారు. ఇన్సెర్విస్ ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన టెట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి జిడ్డి ఎల్లం,జాల సిద్దు,రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి దుభాషి భాస్కర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్,మెతుకు రంగారెడ్డి,జిల్లా కోశాధికారి మంగ నర్సింలు,జిల్లా ఉపాధ్యక్షులు మాధవరెడ్డి,నర్సింలు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని వ్యక్తి మృతి




మన ప్రజాప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూన్ 18:చిన్న శంకరంపేట్ మండలం చందంపేట గ్రామానికి చెందిన షేక్ ఎల్లం (33), రామంతాపూర్ గ్రామానికి చెందిన రెడ్డబోయిన ఆంజనేయులు(35) ఇద్దరు కలిసి, ఎల్లం బైకు పైన చేగుంట నుండి రామంతాపూర్ కు వెళుతుండగా, రామంతాపూర్ గ్రామ చౌరస్త వద్ద, హైదరాబాద్ వైపు నుండి నిజామాబాద్ వైపు వెళుతున్న లారీ ఢీకొనగా, ముందు ఉన్న లారీ టైర్ ఎల్లము కడుపు పైనుండి వెళ్ళగా, తీవ్ర గాయాలు కావడంతో అతన్ని మెరుగైన చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాగా, అప్పటికి చనిపోయినట్లు డాక్టర్ నిర్ధారించారు. ఇట్టి విషయములో మృతిని అన్న షేక్ సిద్ధిరాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి తెలిపారు.

# నేడు..జిల్లాలో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పర్యట



మన ప్రజా ప్రతినిధి తెలుగు పత్రిక ఖమ్మం జిల్లా :ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం రోజున జిల్లాలో పర్యటించనున్నారు. తొలుత ఉదయం 10:15 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో ఎంపీ అందుబాటులో ఉంటారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులను కలుసుకుని వారి విజ్ఞప్తులను స్వీకరిస్తారు. మధ్యాహ్నం 12:30 గంటల నుంచి 1:30 గంటల వరకు జిల్లాలో పలు ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరవుతారు. ఆ తర్వాత మధ్యాహ్నం 3:30 గంటలకు కల్లూరులోని ఇండోర్ స్టేడియంకు చేరుకుంటారు. అక్కడ క్రీడా సౌకర్యాల కల్పన కోసం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు. ఈ మేరకు ఎంపీ క్యాంప్ కార్యాలయం నుంచి గురువారం సాయంత్రం ఓ ప్రకటన వెలువడింది.

# చివ్వేంల పోలీస్ ఆపరేషన్ చబుత్రా..




మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:చివ్వేంల పోలీస్ స్టేషన్స్థానిక ఎస్సై అధ్వర్యంలో అర్ధరాత్రి విస్తృత తనిఖీలు..సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు చివ్వేంల మండల పరిధిలో పోలీసులు ఆపరేషన్ చబుత్రా కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక నిఘా తనిఖీల్లో భాగంగా చివ్వేంల సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) తన సిబ్బందితో కలిసి జాతీయ రహదారి ,(ఎన్ హెచ్-65) వెంట ఉన్న పలు హోటళ్లు, లాడ్జీలలో, దాబాలలో ముమ్మర సోదాలు చేపట్టారు. ఈ ఆపరేషన్ చబుత్రా తనిఖీల ముఖ్య ఉద్దేశాలు, శాంతిభద్రతల పరిరక్షణ, అర్ధరాత్రి వేళల్లో అనవసరంగా తిరిగే వ్యక్తులను నియం త్రించడం, శాంతిభద్రతలను కాపాడటం అని ఎస్సై అన్నారు. జాతీయ రహదారి పరిసరాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు (డ్రగ్స్, గంజాయి రవాణా, దొంగతనాలు, మద్యం సేవించి గొడవలు చేయడం జరగకుండా నిరోధించడం లో భాగంగా చర్యలు చేపట్టాం అన్నారు. మండల పరిధిలోని లాడ్జీలు, హోటళ్లకు వచ్చే కొత్త వ్యక్తుల వివరాలను, వారి ఆధార్ కార్డులను మరియు సీసీటీవీ (సిసిటివి) కెమెరాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించడం జరిగినది. హోటళ్లు, లాడ్జ్ యాజమాన్యాలు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్ఐ హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే తక్షణమే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సూచించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత రోడ్లపై గుంపులుగా చేరి కాలక్షేపం చేసే యువతకు, రోడ్డు పక్కన బైక్‌లపై తిరిగే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు.

# మహిళ మిస్సింగ్, కేసు నమోదు చేసిన పోలీసులు



మన ప్రజప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా నార్దింగి, చేగుంట , జూన్ 18:మెదక్ జిల్లా నర్సింగి మండలం జప్తి శివునూరు గ్రామానికి చెందిన మైలారం ఎల్లమ్మ( 40 )సోమవారం ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం బంధువుల ఇంటి వద్ద వెతికిన, ఆచూకీ లభ్యం కాలేదు. కుటుంబ సభ్యులు మహిళ కనబడుట లేదని నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సృజన తెలిపారు.

# గురువన్నపేట గ్రామంలో ఇందిరమ్మ నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహణ



మనప్రజాప్రతినిధి దినపత్రిక, కొమురవెల్లి, జనగామ నియోజక వర్గం: జనగామ నియోజక వర్గం. కొమురవెల్లి మండలం గురువన్నపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బ్రాహ్మండ్లపల్లి చంద్రమ్ సోదరుడు బ్రాహ్మండ్లపల్లి యాదగిరి,ఇందిరమ్మ నూతన గృహప్రవేశ కార్యక్రమం ఈరోజు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్,హాజరై నూతన గృహాన్ని సందర్శించి యాదగిరి కి మరియు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహాదేవని శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల పథకం కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు నిదర్శనమని,సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం అందించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన అందిస్తోందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు నూతన గృహాన్ని సందర్శించి యాదగిరి ని అభినందించారు. నూతన గృహంలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆతిథ్య విందులో అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ సర్పంచ్ లు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్,ఆత్మ కమిటీ డైరెక్టర్లు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు,మహిళా నాయకులు,అభిమానులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలి....




మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌లేఔట్ అనుమతికి అప్రోచ్ రోడ్డు నిర్మాణం తప్పని సరివాటర్ బాడీస్ ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ లలో ఎటువంటి అనుమతులు ఇవ్వవద్దు జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌లి అన్నారుజిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్ హాల్లో జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పాల్గొన్నారు. పెండింగ్ ఉన్న లేఔట్ అనుమతులపై కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రతి లే అవుట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ లేఔట్ అనుమతులకు వచ్చిన 17 దరఖాస్తులను కమిటీ పరిశీలించిందని అన్నారు. లేఔట్ అనుమతులను మంజూరు చేసే సమయంలో తప్పనిసరిగా ఎటువంటి వాటర్ బాడి ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో రాకుండా జాగ్రత్త పడాలని అన్నారు. లేఔట్ లో అప్రోచ్ రోడ్డు 18 మీటర్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లే ఔట్ లో కేటాయింపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని, ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ లలో అనుమతులు జారీ చేయడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్, మండల సర్వేయర్, ఆర్డిఓ లు సంయుక్తంగా లేఔట్ దరఖాస్తును చుట్టు పక్కల సర్వే నెంబర్లను పరిశీలించి రిపోర్ట్ అందించాలని అన్నారు. లేఔట్ ప్రాంతంలో గతంలో ఏమైనా నీటి వనరులు ఉన్నాయా అని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా సాంకేతికతను వినియోగిస్తూ పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని, మనం జారీ చేసిన అనుమతుల నిబంధనలను అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారు లేదో పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, ఎస్.డి.సి. సదానందం, ఇర్రిగేషన్ సిఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, పి ఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ. శ్రీనివాసా చారి, సుడా సిపిఓ రాజ్ కుమార్, మునిసిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారశాలలో సామూహిక అక్షరాబ్యాస కార్యక్రమం



మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:దుద్దెడ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురువారం రోజు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ వరిగంటి శాస్త్రి, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాలలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసి ఉపాధ్యాయులు. చిన్నారులచే అక్షరాభ్యాసం నిర్వహించిన అనంతరం డీఈఓ శాస్త్రి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు, పేద విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల వసతుల తో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తుందని కాబట్టి ఈ సౌకర్యలను వినియోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలయ్య, ఉపాధ్యాయులు జ్యోతిప్రియ , భారతి, గీతవిద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు

# గురుకుల పాఠశాలను అదనపు కలెక్టర్ భాస్కర్



మనప్రజాప్రతినిధి//ఆలేరు: గురువారం ఆలేరు పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తరగతి గదులు, విద్యార్థుల హాజరు, భోజనశాల, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. మొత్తం ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల, సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు , మధ్యాహ్నం భోజనం పథకం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, ఆహార నాణ్యత మరియు నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# బూత్ ఏజెంట్ల అవగాహన సదస్సు



మనప్రజాప్రతినిధి//ఆలేరు: ఆలేరు నియోజకవర్గంలో, యాదగిరిగుట్ట మండలం, వంగపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఫంక్షన్ హాల్ లో మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గొంగిడి సునిత మహేందర్ రెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా (ూ×=) పై బూత్ ఏజెంట్ల అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అనంతరం బూత్ ఏజెంట్లకు ూ×= పై దిశ నిర్దేశం చేశారు, ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు ఇంచార్జ్ మాజీ నల్గొండ జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ , మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాజీ మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ దీ=ూం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి గమరియు బిఆర్ఎస్ పార్టీ బూత్ ఏజెంట్లు, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేకల మృతి భాజపాకు తీవ్ర నష్టం సంకినేని వెంకటేశ్వర్లు



మనప్రజాప్రతినిధి//గరిడేపల్లి: తెలంగాణ మరియదశ పోరాట నాయకులు భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు ఆకస్మిక మృతి భారతీయ జనతా పార్టీకి తీరని నష్టమని మాజీ శాసనసభ్యులు, భాజాపా కేంద్ర నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంకితభావం, కృషి పట్టుదలతో ముందుకు సాగే తత్వం మేకల సొంతమన్నారు. పార్టీ ఎదుగుదలకు నిరంతరం శ్రమించారని, గడ్డిపల్లిలో నిర్వహించే మాత జాతరలో పార్టీ ఫ్లెక్సీలతో సెంట్రల్ అట్రాక్షన్ గా నిలిచేవారున్నారు. మంచి క్రమశిక్షణ గల నాయకున్ని చిన్న వయసులోనే అకాల మరణం సంభవించడం భారతీయ జనతా పార్టీకి మనోవేదన లాంటిదన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వజరీ కమిటీ మాజీ బోర్డు మెంబర్లు సంధ్యాల సైదులు, పోకల వెంకటేశ్వర్లు, గరిడేపల్లి, పెన్ పహాడ్ మండల అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి మధు, జిల్లా కార్యదర్శి తాళ్ల నరేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పోకల రాములు, కొణతం సత్యనారాయణ రెడ్డి, అన్నారం సర్పంచ్ సుందరి రామారావు, రామినేని కృష్ణయ్య, రామినేని బిక్షమయ్య, కొప్పుల రాంరెడ్డి, చిత్తలూరి సోమయ్య, ఎడవెల్లి బాటసారి తదితరులున్నారు.

# పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఖమ్మం జిల్లాకు చేసిందేమీ లేదు



మనప్రజాప్రతినిధి//నేలకొండపల్లి, జూన్18: ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు..ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ల సమావేశంలో మంత్రుల మీద ప్రభుత్వం మీద అవాకులు చవాకులు పేలడాన్ని ఖండించారు. కేటీఆర్ వ్యాఖ్యలు ప్రజలు చీదరించుకునే విధంగా ఉన్నాయన్నారు. పదేళ్ల బీ ఆర్ ఎస్ పాలనలో ఖమ్మం జిల్లాకు వరగబెట్టింది ఏమీ లేదని ఆయన విమర్శించారు. ముగ్గురు మంత్రులు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నారని119 నియోజకవర్గాల్లో ఖమ్మం జిల్లా నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతున్నారని ఆయన తెలిపారు. బీ అరె ఎస్ నాయకులు చెవులు ఉండి చూడలేక పోతున్నారని ఆయన చెప్పారు. జిల్లాలో కేటీఆర్ ఏ గ్రామంలో అయినా పర్యటించి లబ్ధిదారుల ద్వారా వారికి ఏం చేశామో తెలుసుకోవలన్నారు...ఆ విషయంలో అయినా చర్చకు సిద్ధమని సవాల్ పాలేరు లో శంకుస్థాపన చేసి వదిలేస్తే వాటిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పూర్తి చేస్తున్నారని ఆయన తెలిపారు..ఏదీ పూర్తి చేయని బీ ఆర్ ఎస్ నాయకులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

# యోగా జీవన విధానంలో ఒక భాగం కావాలి




మనప్రజాప్రతినిధి//కూసుమంచి: ఈనెల 13 నుంచి యోగా పై అవగాహన కార్యక్రమాలుకూసుమంచి: యోగా ను తమ రోజువారీ జీవన విధానం లో ఒక భాగం కావాలని ప్రభుత్వ హోమియో వైద్యశాల వైద్యురాలు పోరిక జ్యోతి, యోగా శిక్షకురాలు మాధవి పేర్కొన్నారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక హోమియో వైద్యశాలలో గురువారం అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగా చేయడం వల్ల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల నుంచి అధికమించ వచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఐ.రామకృష్ణ, వి.రాధాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# తేజోవనం అర్బన్ పార్క్ లో వనమహోత్సవ కార్యక్రమం




మన ప్రజాప్రతినిధి కొండపాక మండల్: వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లాలోని గుర్రంగూడ గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి రాష్ట్రవ్యాప్తంగా 16 కోట్ల మొక్కలను ఈ సంవత్సరంలో నాటాలని టార్గెట్ గా పెట్టుకోవాలని నిర్ణయించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములై వనభోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని కొండపాక మండలం మర్పడగా తేజోవనం అర్బన్ పార్క్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు, కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్, జిల్లా ఆటశాఖ అధికారి పద్మజరాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపెల్లి చంద్రం మరియు జిల్లా అధికారులతో కలిసి డిజిటల్ తెరపై వీక్షించిన జిల్లా కలెక్టర్ కే. హేమావతి విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలను నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ఎంత దోహదం చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు జిల్లాలో నిర్దేశించిన 20 లక్షల మొక్కలను నాటేందుకు అటవీ శాఖ మరియు ఇతర శాఖల సమన్వయంతో నర్సరీలలో మొక్కలను సిద్ధం చేయడం జరిగిందని వాటిని నాటి సంరక్షించే కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపట్టడం జరుగుతుందని అన్నారు. మొక్కలు నాటే ఈ బృహత్తర కార్యక్రమంలో జిల్లా ప్రజలందరూ భాగస్వామ్యమై విజయవంతం చేయాలని కోరారు.

# దుద్దెడ పాఠశాలకు వాటర్ ఫిల్టర్ ను అందజేత



మన ప్రజాప్రతినిధి కొండపాక మండల్: దుద్దెడ గ్రామానికి చెందిన కీర్తిశేషులు నర్రా రాఘవరెడ్డి జ్ఞాపకార్థం కోసం అయన కూతురు,అల్లుడు బండి కీర్తి మాధవరెడ్డి దంపతులు గురువారం రోజు దుద్దెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వాటర్ ఫిల్టర్ ను జిల్లా విద్యాధికారి వరిగంటి శాస్త్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో శాస్త్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలనే సదుద్దేశంతో కీర్తిశేషులు అయిన వారి నాన్నగారి పేరు మీద వాటర్ ఫిల్టర్ అందించిన కీర్తిరెడ్డి దంపతులను అభినందిస్తూ పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి వారిని సన్మానించారు. అనంతరం కీర్తిరెడ్డి మాట్లాడుతూ ఈ 2026/27వ విద్యా సంవత్సరానికి గాను చదువులో రాణించి 10వ తరగతిలో మంచి మార్కులులతో ప్రథమ,ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులను అందజేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల విద్యాధికారి పి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ పల్లె జానకి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంలక్ష్మి,ఉపాధ్యాయులు తప్పెట్ల యాదగిరి, జే రజిని, ఎన్.తిరుమల రెడ్డి, ఎం.భారతి , ఆర్.ఉమారని, ఎస్ ఉమారని, జి.రజిని , సువార్త, జగన్నాథ్ రెడ్డి, కృష్ణమూర్తి,గ్రామస్తులు గోనే శ్రీనివాస్ తో పాటు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ ఆపరేషన్ చబుత్రా




మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా: శాంతి భద్రతల రక్షణ, నేరాల నివారణలో భాగంగా జిల్లా పోలీస్ డ్రైవ్.. ఆపరేషన్ చబుత్రాలో భాగంగా అర్ధరాత్రి జిల్లా కేంద్రంలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు. లాడ్జిలు, హోటల్స్, దాబాలు, ట్రాన్స్పోర్ట్ అడ్డాలు, బస్టాండ్ లు, నిర్మానుష్య ప్రదేశంలో పోలీసు బృందాలు విస్తృత సోదాలు జరిపాయి. జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ చబుత్రా కార్యక్రమం చేపట్టి రాత్రి 11 గంటల నుండి అన్ని పోలీసు స్టేషన్ ల పరిధిలో తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా సూర్యాపేట పట్టణ కేంద్రంలో సిఐ వెంకటయ్య అధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బృందాలు తనిఖీలు నిర్వహించాయి. అనుమానం ఉన్న వ్యక్తుల వెలు ముద్రలు తనిఖీ చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణ లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించాం అని సిఐ తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ రక్షణగ ఉంటాం అన్నారు. రాత్రింబవళ్ళు ప్రజల రక్షణలో పని చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు సందీప్ రెడ్డి, మహేందర్, వెంకన్న, సిబ్బంది ఉన్నారు.

మన ప్రజాప్రతినిధి దినపత్రిక



# ప్రజానేత ప్రసాదన్న...



మనప్రజాప్రతినిధి//తెలంగాణ:నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నేటి తెలంగాణ వరకు దళిత వర్గాలకు చెందిన నాయకుల్లో పేరు గడించిన ముఖ్య నాయకుల్లో ముందువరుసలో ఉంటారు దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య. దామోదరం సంజీవయ్య సౌమ్యుడిగా దళిత ప్రజల హృదయాలను గెలుచుకున్న మహోన్నత వ్యక్తిగా కీర్తి గడించాడు. ఎలాంటి ఆడంబరాలకు చొటివ్వకుండా, అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా రాజకీయ జీవితాంతం ఓ సామాన్య వ్యక్తిగా జీవించాడు. తన రాజకీయ జీవితంలో ఒక్కటంటే ఒక్క విమర్శ కూడా ఎదుర్కోలేని మచ్చలేని మనిషి దామోదరం సంజీవయ్య. ఆయన మచ్చలేని రాజకీయ జీవితం తెలుగు ప్రజలందరికీ అలం కారప్రాయం. ఆదర్శవంతం. అనుసరణీయం. నాటి ఉమ్మడి రాష్ట్రం ఏపీ, తెలంగాణ రాష్ట్రాలుగా విడిపోయింది. సంజీవయ్యను తెలంగాణ ప్రజలు మెల్లిమెల్లిగా మర్చిపోతున్న తరుణంలో తెలంగాణ సంజీవయ్యగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ గుర్తింపు పొందుతున్నారు. తెలంగాణలో పేరొందిన దళిత నాయకుల్లో ప్రసాద్ కుమార్ సైతం ప్రధాన వరుసలో ఉంటారు. అచ్చుగుద్దినట్టుగా సంజీవయ్య నిరాడంబరతను, నీతి, నిజాయతీని పుణికిపుచ్చుకుని ప్రసాద్ కుమార్ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ తెలంగాణ ప్రజలందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే సంజీవయ్య అడగులో అడుగులేస్తూ ముందుకు సాగుతున్నారని ఢంకా భజాయించి చెప్పొచ్చు. సంజీవయ్య తరువాత మళ్లీ దళిత ముఖ్యమంత్రి ఉమ్మడి రాష్ట్రంలో కాని తెలంగాణలో గాని కాలేదు. సంజీవయ్య మాదిరిగా మచ్చలేని మనిషిగా పేరు గడించిన గడ్డం ప్రసాద్ కూడా తెలంగాణకు సీఎం కావాలని ఈ ప్రాంత ప్రజల బలమైన ఆకాంక్ష. దళిత ప్రజల్లో ఆ కాంక్ష మరీంత ఎక్కువనే చెప్పొచ్చు.

## ▶రాజకీయ నేపథ్యం

గడ్డం ప్రసాద్ వికారాబాద్ జిల్లా తాండూరు కుమ్మరిగల్లిలో పాల ఎల్లమ్మ-ఎల్లయ్య దంపతులకు జన్మించాడు. ఆయన తన రాజకీయ జీవితాన్ని అట్టడుగు స్థానం నుంచి ప్రారంభించి అత్యున్నత శిఖరానికి చేరుకున్నాడు. 2001లో స్థానిక సంస్థల ఎన్నికల్లో మర్పల్లి నుంచి ఎంపీటీసీగా గెలుపొంది ఎంపీపీ అయ్యారు. ఎంపీటీసీగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి అసెంబ్లీ స్పీకర్ వంటి అత్యున్నత పదవీ వరకు అంచెలంచెలుగా ఎదిగాడు. మొదట్లో రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, ఎస్సీ సెల్ జిల్లా, రాష్ట్ర కో-ఆర్డినేటర్‌గా పనిచేశాడు. 1989లో పూర్తి స్థాయి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఉద్యమ సమయంలో 2008లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించి తొలిసారి అసెంబ్లీలోకి అడుగుపెట్టాడు. 2009లో డాక్టర్ చంద్రశేఖర్‌పై గెలిచి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి కెబినెట్‌లో జౌళిశాఖ మంత్రిగా సేవలందించారు.

## ▶అభివృద్ధి కాముకుడు

గడ్డం ప్రసాద్ అభివృద్ధి కాముకుడు. వికారాబాద్ అభివృద్ధి కోసం నిరంతరం తపించే మనస్తత్వం ఆయన సొంతం. అభివృద్ధిని మాటల్లో కాకుండా చేతల్లో చూపించే అసలు సిసలైన మాస్ లీడర్. అనంతగిరి టూరిజం నుంచి ఆరోగ్యశ్రీ వరకు, రోడ్ల నుంచి బ్రిడ్జిల వరకు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు. చెక్ డ్యామ్‌ల నుంచి ప్రాజెక్టుల వరకు తన మార్క్ డెవలప్మెంట్‌ను ప్రజల కండ్ల ముందుం చాడు. వికారాబాద్ ప్రజలు ప్రసాదన్నను ముద్దుగా పెద్దన్న (పెద్ద మనిషి)గా పిలుస్తుం టారు. చిన్నచితక నుంచి పండు ముసలవ్వల వరకు అందరూ అన్న అన్న అంటూ అప్యాయంగా సంబోధిస్తారు. అన్న అంటే చాలు నేనున్నా అంటూ క్షణాల్లో వాలిపోతుంటారు. అన్నివర్గాలను అమితంగా ప్రేమించే ప్రసాదన్నకు భవిష్యత్‌లో సీఎం పదవి దక్కాలన్నదే తెలంగాణ బలహీనవర్గాల బలమైన కాంక్ష. కరుడుగట్టిన కాంగ్రెస్ వాది, క్రమశిక్షణ గల కాంగ్రెస్ సైనికుడికి సీఎం పదవి సముచితమైనదేనని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.



సీనియర్ జర్నలిస్ట్,ఎపుల్లూరు శ్రీనివాస్

## తెలంగాణ డిజిటల్ క్యాబినెట్‌కు ఆమోదం

హైదరాబాద్, జూన్ 18 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ పాలన దిశగా మరో కీలక అడుగు వేసింది. రాష్ట్ర మంత్రివర్గ సమావేశాలను పూర్తిగా పేపర్‌లెస్ విధానంలో నిర్వహించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రుల ప్రత్యేక సమావేశంలో తెలంగాణ డిజిటల్ క్యాబినెట్ నిర్వహణకు అధికారికంగా ఆమోదం లభించింది. డిజిటల్ గవర్నెన్స్‌ను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఇకపై మంత్రివర్గ సమావేశాలకు సంబంధించిన ఎజెండా, అంశాలు, నివేదికలు, ప్రతిపాదనలు అన్నీ డిజిటల్ రూపంలోనే అందుబాటులో ఉంటాయి. దీంతో కాగితాల వినియోగం గణనీయంగా తగ్గనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులందరికీ ప్రత్యేక ట్యాబ్‌లను సమాచార సాంకేతిక శాఖ మంత్రి శ్రీధర్ బాబు అందజేశారు. ఈ ట్యాబ్‌ల ద్వారా మంత్రులు సమావేశాలకు సంబంధించిన అన్ని వివరాలను సులభంగా పరిశీలించవచ్చు. ఆధునిక సాంకేతికత వినియోగంతో నిర్ణయాల ప్రక్రియ మరింత వేగవంతం కానుందని అధికారులు తెలిపారు. డిజిటల్ క్యాబినెట్ అమలు విధానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ట్యాబ్‌లలో అందుబాటులో ఉన్న సమాచారం, ఎజెండా ప్రదర్శన, డిజిటల్ నిర్వహణ విధానంపై ఆయన అధికారులతో చర్చించారు. వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేలా అవసరమైన సూచనలు చేశారు. ఈ-బుక్ విధానం ద్వారా మంత్రులకు క్యాబినెట్ సమావేశాలకు సంబంధించిన అన్ని అంశాలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో సమాచార మార్పిడి సులభతరం కావడంతో పాటు సమయం, వ్యయం కూడా

## విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగుల పంపిణీ

హైదరాబాద్, జూన్ 18 (మనప్రజాప్రతినిధి): మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జీవితాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. బేగంపేటలోని స్వామి రామానంద తీర్థ మెమోరియల్ స్కూల్‌ను సందర్శించిన ఆయన విద్యార్థులకు నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తలసాని ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. చిన్నారులతో మమేకమై వారి చదువులు, అభిరుచుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో గడిపిన సమయం ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పీవీ నరసింహారావు బహుభాషా కోవిదుడిగా, దూరదృష్టి గల నాయకుడిగా దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. 16 భాషల్లో ప్రావీణ్యం సాధించిన ఆయన జీవితం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. విద్యార్థులు కూడా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు పోషకాహారం కూడా విద్యార్థుల అభివృద్ధికి ఎంతో అవసరమని కేటీఆర్ అన్నారు. సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దే చిన్నారులకు నాణ్యమైన విద్య, మెరుగైన సదుపాయాలు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలకు తమ మద్దతు కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణలో గతంలో విద్యారంగ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేసిన కేటీఆర్, 2023లో ప్రారంభించిన